

# రాజన్నపేటలో మాజీ ఎంపీటీసీలు పరామర్శించిన కేటీఆర్.....

02

ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

గురువారం13 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:17



# ఆది శ్రీనివాస్‌పై బీజేపీ నేతల వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్

## - వేములవాడలో మీడియా సమావేశం

**వేములవాడ,ఆగస్టు,12:ప్రజాజ్యోతి.**

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై నిన్న బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు బీజేపీ నాయకుల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ హిందూ మతాన్ని అడ్డుపెట్టుకొని గెలిచిన నాయకుడు మీ నాయకుడు అని అన్నారు స్థాయి మరిచి మాట్లాడితే ఊరుకోం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజీనామా చేయాలని మాట్లాడటం విడ్డూరంగా ఉంది అని అన్నారు.

వివరాలు 2లో



# మంత్రి తుమ్మలను కలిసిన పీఏసీఎస్ చైర్మన్లు

**తిమ్మాపూర్, ఆగస్టు 12 ( ప్రజాజ్యోతి ) :-**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పీఏసీఎస్ నూతన చైర్మన్లు బుధవారం టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,

వివరాలు 2లో



# ముస్తాబాద్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**ముస్తాబాద్, ఆగస్టు 12: ( ప్రజా జ్యోతి ):**

భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో మంగళగడ్డ హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ముస్తాబాద్ ప్రధాన రహదారి మీదుగా కొనసాగింది.

వివరాలు 2లో

# ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగానే రాజన్న ఆలయ అభివృద్ధి

## – రాజన్న ఆలయ అభివృద్ధి పై శృంగేరి పీఠాధిపతుల శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి,శ్రీశ్రీశ్రీ విధుషేకర స్వామి వారిని కలిసిన ప్రతినిధులు బృందం

**వేములవాడ,ఆగస్టు,12:ప్రజాజ్యోతి.**

స్వామి వారినీ కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డి వేముల శ్రీనివాస్, ఎండోమెంట్ కమిషనర్ హనుమంత రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద హరి, విటిడిఎ వైస్ చైర్మన్ గరిమ అగ్రవాల్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఇంచార్జీ స్థాన చార్యులు ఉమేష్ శర్మ,

వివరాలు 2లో



# ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగానే రాజన్న ఆలయ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

ఉప ప్రధాన అర్చకులు శరత్ శర్మ శృంగేరి పీఠం తెలంగాణ రాష్ట్ర బాధ్యులు వ్యాసోజుల రాధకృష్ణా శర్మ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను ఆగమ శాస్త్రం, భక్తుల మనోభావాలకు అనుగుణంగా చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.బుధవారం వేములవాడ ఆలయ అభివృద్ధి పనులపై వివరాలను తెలియజేసేందుకు శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆలయ అధికారులు, అర్చకులతో కలిసి ఆది శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన పనులు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నమూనాలు, ఫొటోలను పీఠాధిపతికి వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం సుమారు 2000 వేల కోట్ల నిధులు కేటాయించారని, గోదావరి పుష్కరాల కోసం 1000 కోట్లు మంజూరు చేశారని స్వామి వారికి వివరించారు...రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భాగంగా గతంలో చెప్పినట్లుగానే గర్భాలయం, మహామండపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చడం లేదని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రెండు వేల కోట్లకు పైచిలుక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు..వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి కోసం మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కొండా సురేఖతో పాటు అధికారులు, ఆలయ అర్చకులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.250 కోట్ల మేర నిధులు కేటాయించి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం దాదాపు 55 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఆలయ అభివృద్ధి కోసం గతంలో రూ.50 కోట్లు, అనంతరం రూ.100 కోట్లు, తాజాగా రూ.99.40 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు.వేములవాడ ఆలయ గర్భాలయం, మహామండపాన్ని తొలగిస్తున్నారంటూ గత రెండు రోజులుగా కొన్ని పత్రికలు, సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని, ఈ అంశంపై భక్తుల్లో నెలకొన్న అనుమానాలను శృంగేరి పీఠాధిపతి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.గతంలో చెప్పినట్లుగానే గర్భాలయం ,మహామండపాన్ని యథావిధి ఉంటుందని తెలిపారు..1973లో నిర్మించిన ప్రస్తుత శిఖరం, భవిష్యత్తులో బంగారు తాపడం చేసుకునే అవకాశం ఉండేలా శిలామయంగా శిఖర స్థాయిని మరింత పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ అంశంపై ఆగమ శాస్త్రం, సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్లామని శృంగేరి పీఠాధిపతి సూచించారని చెప్పారు.ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనివెట్టి మండపాన్ని ఆధునికంగా నిర్మిస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. గతంలో రేకుల షెడ్డు ఉన్న ప్రాంతంలో 20 అడుగులు, 24 అడుగుల విభాగాలతో మండప నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.ఆలయ అభివృద్ధి పనులన్నింటినీ పరిశీలించిన శృంగేరి పీఠాధిపతి పనులు శుభప్రదంగా ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు.ఆలయ అభివృద్ధి పనులకు సుమారు 4.80 లక్షల క్యూబిక్ ఫీట్ల శిల అవసరమవుతుందని అధికారులు వివరించినట్లు తెలిపారు. ఆగమ శాస్త్రానికి అనుగుణంగా, ఆలయ ప్రాచీనతను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బాసర నుంచి భద్రాచలం వరకు రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా శృంగేరి పీఠాధిపతి అడిగి తెలుసుకున్నారని తెలిపారు. సనాతన సంప్రదాయాలను, ప్రాచీన దేవాలయాలను పరిరక్షించడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.ఆగమ శాస్త్రం, భక్తుల మనోభావాలు, శృంగేరి పీఠాధిపతి సూచనలకు అనుగుణంగానే రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. గర్భాలయం, మహామండపాన్ని ముట్టేది లేదు. శిఖర స్థాయిని పెంచే అంశాన్ని మాత్రమే పరిశీలిస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు.శృంగేరి పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్న సందర

# ఆది శ్రీనివాస్‌పై బీజేపీ నేతల వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

దేవుని పేరు చెప్పి వందల కోట్లు దండుకున్నది మీరే. కేంద్ర మంత్రి బండి సంజయ్ వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలి అని ప్రశ్నించారు.వేములవాడ పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సుమారు రూ.400 కోట్ల నిధులు తీసుకొచ్చారని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ, రాజన్న ఆలయ అభివృద్ధి తదితర పనులతో వేములవాడ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.సలహాలు ఇవ్వాల్సింది పోయి వేములవాడలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు. గతంలో 30 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి ఇప్పుడు మూడు సంవత్సరాల్లో జరుగుతుంటే బీజేపీ నాయకులకు అది కనిపించడం లేదా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన పీఏసీఎస్ చైర్మన్లు

మొదటిపేజీ తరువాయి

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు.బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా నూతన చైర్మన్లు మంత్రికి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతన చైర్మన్లను మంత్రికి పరిచయంచేశారు.సహకార సంఘాల అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమానికి చైర్మన్లు అంకితభావంతో పనిచేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలు, రైతులకు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని కోరారు. సహకార సంఘాలను మరింత బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మంత్రిని కలిసిన వారిలో ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి ఊటూరు,గోపు మల్లారెడ్డి పోరండ్ల ,ఒగ్గు దామోదర్ బెజ్జంకి,రొంటాల లక్ష్మారెడ్డి పచ్చునూరు,గంగుల రాంరెడ్డి గట్టుదుద్దెనపల్లి,గాజుల మహేశ్ మెట్ పల్లి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి ఇల్లంతకుంట,నాగిశెట్టి రాజయ్య మానకొండూర్,గోపగోని బస్వయ్యగౌడ్ గద్దపాక,మోరపల్లి రమణారెడ్డి నుస్తులాపూర్, కీసర సంపత్ తాడికల్ ఉన్నారు.

# ముస్తాబాద్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

మొదటిపేజీ తరువాయి

జాతీయ జెండాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. సుమారు 100 మందితో నిర్వహించిన ఈ ర్యాలీలో దేశభక్తి నినాదాలు మార్మోగాయి. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా పట్ల ప్రతి ఒక్కరూ గౌరవభావంతో ఉండాలని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి, బుచ్చెల్లి మహేశ్వరి, సర్పంచులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, నక్కాదాసరి రవీందర్, మెంగని శ్రీనివాస్, ఉప సర్పంచులు కోలా కృష్ణ, నక్కల రాజు, దగ్గు నవీన్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే తిరుపతి, ప్రశాంత్, మల్లేశం, జనార్దన్, శ్రీనివాస్ రావు, రమేష్ రెడ్డి, నరేష్, వరి వెంకటేష్, చిగురు వెంకన్న, కార్తీక్ రెడ్డి, రామ్ గోపాల్, కరెడ్ల మల్లారెడ్డి, వేణుగోపాల్, సునంద, ప్రశాంత్ రెడ్డి, మహేష్, దీటి సత్తయ్య, వినయ్, అనిల్, శ్రావణ్, బాలరాజు, ఒరగంటి సత్యం, ప్రభాకర్ రెడ్డి, కాసరపు రవి, పీరల విజయ్, కామెతికారి పద్మ, చిర్రం మహేష్, విజయ్, చంద్రశేఖర్, సామాజిక మాధ్యమాల సమన్వయకర్త రమేష్, సహ సమన్వయకర్త ధను, రాకేష్, శ్యామ్, నర్సింహులు, వెంకటేష్, పాశం, హరీష్, యాదగిరి, అంజిరెడ్డి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నపేటలో మాజీ ఎంపీటీసీలు పరామర్శించిన కేటీఆర్.....

మొదటిపేజీ తరువాయి

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 12( ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో బాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్ సోదరుడు నమ్మిన కొండ దేవరాజ్ అతని కుటుంబ సభ్యులను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారము కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ నెమలికొండ శ్రీనివాసు ఓదార్పు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రహదారి భద్రతకు చర్యలు చేపట్టాలని కోరిన సర్పంచ్

## - రూ.14 లక్షలు మంజూరు చేసిన కలెక్టర్‌కు గ్రామ ప్రజల కృతజ్ఞతలు

**ముస్తాబాద్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండల్ తెర్లుమద్ది గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం బైతి దుర్గమ్మ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి గామంలోని ప్రధాన సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా తెర్లుమద్ది ఎక్స్‌రోడ్డు నుంచి ఇబ్రహీంపూర్ వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రహదారిపై ప్రమాదకరమైన మలుపులు ఎక్కువగా ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.రహదారిపై వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదకర మలుపుల వద్ద వేగ నియంత్రణ చర్యలు ేపట్టాలని సర్పంచ్ కోరారు. ముఖ్యంగా అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు సేఫ్టీ బోర్డులు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేయాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ బైతి దుర్గమ్మ విజ్ఞప్తికి స్పందించిన కలెక్టర్ రహదారి భద్రతా చర్యల కోసం దాదాపు రూ.14 లక్షలు మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేయడం ద్వారా ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు మార్గం సుగమమైందని తెలిపారు.ఈ సందర్భంగా




నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కు, సంబంధిత ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులకు గ్రామ ప్రజల తరఫున, గ్రామ పంచాయతీ పాలకవర్గం తరఫున సర్పంచ్ బైతి దుర్గమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన నిధులతో రహదారి భద్రతా చర్యలను త్వరితగతిన చేపట్టి ప్రమాదకర ప్రాంతాలను సురక్షితంగా మార్చాలని ఆమె కోరారు. భద్రతా చర్యలు పూర్తయితే వాహనదారులు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో పాటు ప్రమాదాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# కన్నాలలో హర్ ఘర్ జల్

## - తాగునీటి సరఫరాపై క్షేత్రస్థాయి పరిశీలన

**మంథని, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం కన్నాల గ్రామంలో సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ కీర్తన బుధవారం హర్ ఘర్ జల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తాగునీటి సరఫరా వ్యవస్థ, పైప్‌లైన్ నిర్వహణ, నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు. వివిధ వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఏఈ కీర్తన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, వార్డు సభ్యులు ముసుకుల కృష్ణవేణి, చంద్రు పద్మ, కావాటి రజిత, గ్రామ కార్యదర్శి కేశెట్టి మధుకర్, సైట్ ఇంజనీర్ లక్ష్మణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**గంభీరావుపేట, ఆగస్టు 12:( ప్రజా జ్యోతి)**

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు కోటి రమేష్, మరియు బిజెపి నాయకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి కేజీ టు పీజీ నుండి తెలంగాణ స్తూపం వరకు బిజెపి నాయకులతో కలిసి జాతీయ జెండాలను చేత పట్టుకొని ర్యాలీగా వెళ్లారు. అనంతరం జనగణమన ఆలపించారు. ఈ సందర్భంగా బిజెపి మండలాధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ, జాతీయ జెండా దేశ సార్వభౌమత్వం, ఐక్యత, త్యాగాలకు ప్రతీక అని అన్నారు. యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు.




ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవసాని కృష్ణ, కోటయ్య గారి రాజేందర్ రెడ్డి, పొన్నాల పల్లె సర్పంచ్ మహేష్,డాక్టర్ సత్యనారాయణ, కొక్కు దేవేందర్ యాదవ్, ,శ్రావణ్ యాదవ్, దేవేందర్ యాదవ్, ఎల్లం, ఎలేందర్, ఎక్కలి దేవి చంద్రం యాదవ్, సర్వోత్తమ్, బంగ్లా శ్రీధర్ గౌడ్, నర్సింలు, రమేష్, గుర్రం నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు తో పటు పలువురు బిజెపి నాయకులు డిగ్రీ, మరియు జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహనకు సెల్ఫ్ అసెస్‌మెంట్ యాప్

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 12 ప్రజా జ్యోతి:**

హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అపోహలు, సందిగ్ధతలను తొలగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సెల్ఫ్ అసెస్‌మెంట్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర తెలిపారు.ఈ యాప్‌ను ఉపయోగించుకోవడం ద్వారా హెచ్ఐవీకి సంబంధించిన వివరాలను స్వయంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. హెచ్ఐవీ ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికి జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ విభాగం వైద్య సిబ్బంది ద్వారా అవసరమైన సురక్షిత వైద్య సేవలు, సలహాలు అందిస్తారని తెలిపారు.హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సరైన వైద్య సేవలు అందితే జీవన ప్రమాణాల్లో ఎలాంటి ప్రతికూల మార్పు ఉండదని డాక్టర్ పవిత్ర స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వచ్ఛందంగా సెల్ఫ్ అసెస్‌మెంట్ యాప్‌ను వినియోగించుకుని హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పొందాలని ఆమె కోరారు.ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ సూచించారు.



## ఆగస్టు 13 నుంచి యాప్ ద్వారానే ఎరువుల పంపిణీ

ఇల్లందకుంట, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):

రైతులకు ఎరువుల పంపిణీని పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు నూతన డిజిటల్ విధానం అమల్లోకి రానుంది. ఆగస్టు 13 నుంచి ఇల్లందకుంట మండలంలో ఎరువుల పంపిణీ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్ ద్వారానే నిర్వహించనున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.రైతులు ముందుగానే యాప్‌లో నమోదు చేసుకుని తమ భూమి, పంట వివరాలను నమోదు చేసి అవసరమైన ఎరువులను బుక్ చేసుకోవాలి. దరఖాస్తు అనంతరం యాప్‌లో వచ్చే క్యూఆర్ కోడ్, టోకెన్ నంబర్ ఆధారంగా ఎరువులు పొందవచ్చు.రైతులు ఆధార్, రైతు గుర్తింపు సంఖ్య, మొబైల్ నంబర్, భూమి వివరాలను సిద్ధంగా ఉంచుకుని ముందుగానే నమోదు పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. యాప్ నమోదులో ఇబ్బందులు ఉంటే గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి లేదా ఎరువుల విక్రయ కేంద్రాలను సంప్రదించాలని కోరారు.

## మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులు నిర్వహించాలి

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):



మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో ఖాళీగా ఉన్న మొదటి అంతస్తును వినియోగంలోకి తీసుకొని, మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలిక ప్రాతిపదికన అక్కడ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. కళాశాల భవనం, తరగతి గదులు, ఖాళీగా ఉన్న మొదటి అంతస్తును పరిశీలించారు. మల్లేపల్లి డిగ్రీ కళాశాలకు దూరం ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు కళాశాలకు హాజరు కావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ముఖ్యంగా మహిళా విద్యార్థులు రాకపోకల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిన విషయాన్ని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలికంగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఖాళీగా ఉన్న మొదటి అంతస్తులో నిర్వహించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తరగతుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను సమన్వయంతో కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్, అధికారులు పాల్గొన్నారు.

## బాకుర్ పల్లె పాఠశాలకు సర్పంచ్ మైక్ సెట్ విరాళం....

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 12 (ప్రజా జ్యోతి )

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాక్రుపల్లె గ్రామ సర్పంచ్ బొడ్డు జయశ్రీ భాగ్యరాజ్ తన సొంత ఖర్చులతో ప్రభుత్వ పాఠశాలకు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పదివేల రూపాయల విలువగల మైక్ సెట్ ను అందించారు .విద్యార్థులకు బాలానంద కార్యక్రమము పాటలు ,పద్యాలు నేర్చుకోవడానికి సమావేశాలు ఏర్పాటు ఏర్పాటుకు అనుగుణంగా ఉంటుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలకి ఉపయోగంగా ఉంటుందని మైక్ సెట్ ఇచ్చినట్టు గ్రామ సర్పంచి బొడ్డు జెసి భాగ్యరాజ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, మైపాల్ సర్పంచి నిర్ణయానికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## గాయత్రి కళాశాలలో గోప్టై ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 12 ప్రజా జ్యోతి:



పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం గోప్టై ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోప్టై టీం హెచ్ఓడీ విశ్వరూపిణి, హెచ్ఆర్ నఫీజా హాజరై విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, వర్క్ ఎన్విరాన్‌మెంట్, జాబ్ రోల్స్, కెరీర్ ప్రాస్పెక్ట్స్, వర్క్ ఎక్స్‌పీరియన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు తమ కెరీర్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు అవసరమైన నైపుణ్యాలు, ఉద్యోగ రంగంలోని అవకాశాలపై వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా పలు సూచనలు చేశారు.ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొని తమ రెజ్యూమ్‌లను అందజేశారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించిన గోప్టై టీంకు కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఉత్తర తెలంగాణలో పెరుగుతున్న కిడ్నీ వ్యాధి సి కె డి భారం




కరీంనగర్ టౌన్ ఆగస్టు 12( ప్రజా జ్యోతి )

ఉత్తర తెలంగాణలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (సి కె డి ) పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించేందుకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని హైదరాబాద్ స్టార్ హాస్పిటల్స్ సీనియర్ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ అరుణ్ పొన్న సూచించారు.కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో పెద్దలలో సుమారు 7.4 శాతం మందికి మూత్రపిండాల పనితీరు తగ్గినట్లు ఐ సి ఎం ఆర్ నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు. అధిక రక్తపోటు, మధుమేహం, పెయిన్‌కిల్లర్ల అధిక వినియోగం, వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం సి కె డి తీవ్రతకు ప్రధాన కారణాలని తెలిపారు.ప్రారంభ దశలోనే గుర్తించేందుకు బీపీ, రక్తంలో చక్కెర, సీరమ్ క్రియాటినిన్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. వ్యాధి ముదిరిన తర్వాత కాకుండా ముందుగానే నెఫ్రాలజిస్ట్‌ను సంప్రదిస్తే చికిత్సను సమర్థంగా నిర్వహించవచ్చన్నారు.కిడ్నీ మార్పిడి విషయంలోనూ ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. బ్లడ్ గ్రూప్ సరిపోని సందర్భాల్లో ఏ బి ఓ ఇన్‌కంప్యాటిబుల్ ట్రాన్స్‌ప్లాంట్, అలాగే పెయిర్డ్ కిడ్నీ స్వాప్ వంటి ఆధునిక విధానాలతో అర్హులైన రోగులకు మార్పిడి అవకాశాలను విస్తరించవచ్చని వివరించారు.ఈ సందర్భంగా 2024లో సోదరుడి కిడ్నీతో హై-రిస్క్ కిడ్నీ మార్పిడి చేయించుకున్న రాజు తన అనుభవాన్ని పంచుకున్నారు. సరైన సమయంలో అందిన వైద్యం, ఆధునిక మార్పిడి విధానాలతో తాను సాధారణ జీవితానికి తిరిగి వచ్చానని తెలిపారు.ప్రజలకు ముఖ్య సూచన: మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు ప్రత్యేకంగా కిడ్నీ పరీక్షలు చేయించుకోవడంతో పాటు, వైద్యుల సలహా లేకుండా పెయిన్‌కిల్లర్లను దీర్ఘకాలం ఉపయోగించకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

# భారతీయగ్రంథాలయపితామహుడు, ఎస్.ఆర్.రంగనాథన్ గ్రంథాలయాలుజ్ఞానభాండాగారాలు

## - విక్కుర్తి.లక్ష్మీనారాయణ - ప్రధానోపాధ్యాయుడు



వేములవాడ,ఆగస్టు,12:ప్రజాజ్యోతి.

జాతీయ గ్రంథాలయ దినోత్సవం, భారతీయ గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల అర్బన్ కాలనీ వేములవాడలో రంగనాథున్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి విద్యార్థులతో గ్రంథాలయ పుస్తకాల పఠనం చేయిండం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " భారతీయ గ్రంథాలయ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతిని ఏటా కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రంథాలయ దినోత్సవం గా జరుపుకుంటుందని, ఆయన 1892 ఆగస్టు 12వ తేదీన తమిళనాడులో జన్మించాడని, గ్రంథాలయ వ్యవస్థ వికాసానికి విశేషంగా కృషి చేసిన ఆయన జయంతిని జాతీయ గ్రంథాలయ దినోత్సవం గా ప్రకటించి ఘనంగా నిర్వహించడం జాతికి గర్వకారణమని, రంగనాథన్ రాయని గ్రంథం లేదు, చేయని పరిశోధన లేదని, నిత్య విద్యార్థిగా, నిరంతర అన్వేషిగా పేరుగాంచిన రంగనాథన్ గ్రంథాలయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, పుస్తకాలపై అభిమానం, గ్రంథాలపై ఆసక్తి ఉండటంతో పరిశోధన వైపు అడుగు వేశారని, భావితరాలకు అవసరమైన ఎన్నో గ్రంథాలు, ప్రణాళికలు అందించారని, ప్రస్తుత గ్రంథాలయ విజ్ఞానం ఒక విధానంగా, శాస్త్రంగా అభివృద్ధి చెందిందంటే ఆయన చలివేనని చెప్పవచ్చునని, భారతదేశంలో అకాడమిక్ లైబ్రరీలతో పాటు, పబ్లిక్ లైబ్రరీలలో అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, మద్రాసు యూనివర్సిటీలో రంగనాథన్ గ్రంథాలయ అధికారిగా పనిచేసినప్పుడు పబ్లిక్ లైబ్రరీ సిస్టం ను చట్టంగా తీసుకువచ్చేందుకు కృషి సలిపి సఫలీకృతులయ్యారని, ఆయన సూచించిన 'ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్' ఇప్పటికే మార్గదర్శకాలు గా నిలవడం విశేషమని, ఆయన రూపొందించిన 'కోలన్ క్లాసిఫికేషన్ స్కీమ్' పంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచినదని, కోలన్ క్లాసిఫికేషన్ అంటే డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ గ్రంథాలయ వ్యవస్థకు సంబంధించిన ప్రపంచవ్యాప్త ధోరణులను పరిశీలించి, విశేష అనుభవం గడించి, గ్రంథాలయ కేటలాగులను తయారు చేయడానికి ఒక కొత్త కోడ్ ను1933లో రూపొందించారని, కోలన్ క్లాసిఫికేషన్ అని పిలిచే ఈ వర్గీకరణ సూత్రాన్ని దేశంలోని చాలా గ్రంథాలయాలు అనుసరిస్తున్నాయని, పుస్తకం వ్యక్తిత్వం, విషయం, శక్తి, నిడివి, సమయం అనే ఐదు ప్రాథమిక సూత్రాల ఆధారంగా కోలన్ క్లాసిఫికేషన్ రూపకల్పన జరిగిందని, లైబ్రరీల నిర్వహణలో లైబ్రేరియన్ లు ఎంతో కీలకమని, గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను భద్రంగా చూడడంతో పాటు, వాటిని క్రమ పద్ధతిలో ఉంచి కావలసిన పుస్తకాన్ని క్షణాల్లో తీసుకునేలా ఏర్పాటు చేస్తారని, తరగతుల వారీగా పుస్తకాలను సెల్ఫులలో ఉంచుతారని, చెందాదారులకు కావలసిన పుస్తకాలను డెలివరీ చేయడంతో పాటు, గ్రంథాలయానికి సంబంధించిన అన్ని రికార్డులు నిర్వహిస్తుంటారని, ఇంతకీలకమైన లైబ్రేరియన్లు లేకుండా ప్రభుత్వ గ్రంథాలయాలు నడుస్తుండడం శోచనీయమని, రాష్ట్రంలో పలు ప్రభుత్వ గ్రంథాలయాలకు సొంత భవనాలు లేవని, అద్దె భవనంలో నడుస్తున్నాయని, కొన్నింటికి సొంత భవనాలున్నప్పటికీ శిథిలావస్థలో ఉన్నాయని, ప్రతి జిల్లా కేంద్రంలో పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని, రాష్ట్రం అభివృద్ధి చెందడం అంటే విజ్ఞానం అభివృద్ధి చెందడమేనని, మరి విజ్ఞానం అభివృద్ధి చెందాలంటే గ్రంథాలయాలు సమర్థవంతంగా నడవాలని, విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే పుస్తక పఠనం తప్పనిసరి అని, ఎంతటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా పుస్తకం ప్రాధాన్యత తగ్గలేదని, ఆ విజ్ఞాన భాండాగారాలను మరింతగా విస్తరించిన నాడే సమాజానికి మేలు చేకూరుతుందని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

---

# తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయ పోరాటకమిటీ నాయకులు

ఇల్లంతకుంట ఆగస్టు 12(ప్రజా జ్యోతి)



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఖురాజ పిలుపుమేరకు దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లో బుధవారం రోజు తహసీల్దార్ రాచకట్ల సురేష్ కు పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు సత్వర పరిష్కారం కోసమే మెమోరాండం సమర్పించడం జరిగిందన్నారు. పి అర్ సి నివేదిక తెప్పించి వెంటనే అమలు చేయాలని అలాగే ఆరు విడుతల డిఎ లు వెంటనే మంజూరు చేయాలన్నారు. 2003 ఖాజ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, +. ూ 25 ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక్క ఉపాధ్యాయుడు ఉండేలా సవరించాలని కోరారు. ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టడంతో పాటు కేజీబీవి ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలన్నారు. దీజుఽ అర్హతలు ఉన్న ఉపాధ్యాయులందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్ఎం ప్రమోషన్లు కల్పించాలని కోరారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 జీరో కింద జీతాలు చెల్లించాలని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సరిపడా పుస్తకాలు యూనిఫార్మ్ వెంటనే అందించాలని, మధ్యాహ్న భోజనంలో మెను సవరించి, మధ్యాహ్న భోజన వర్కర్లకు నెలనెలా జీతాలు అందించాలన్నారు.ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ జునూ లో ఉపాధ్యాయుల జీతంలో కోత విధిస్తున్నప్పటికీ ఏ ఒక్క ఉపాధ్యాయునికి సరైన ట్రీట్మెంట్ అందడం లేదని అన్ని ఆసుపత్రిలో వైద్యం అందేలా చూడాలని డిమాండ్ చేశారు.తీఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్ దీఖీ రాష్ట్ర అధ్యక్షులు, తూముకుంట నరేందర్ రెడ్డి ఖఖీ రాష్ట కౌన్సిలర్ రమేష్ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ బి టి ఎఫ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ టి పి టి ఎఫ్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అశోక్ రెడ్డి వంశీదర్ రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారూ

# శిథిలావస్థలో పంచాయతీ భవనం.. వీవో భవనం ఎందుకు?

## - పంచాయతీకి కేటాయించిన స్థలంలో నిర్మాణంపై ప్రశ్నార్థకాలు




**ఇల్లందకుంట, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

చిన్నకోమటిపల్లి గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారుతున్నప్పటికీ, అదే పంచాయతీకి కేటాయించిన స్థలంలో వీవో భవనం నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. పంచాయతీకి సొంత భవనం లేక ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితుల్లో, అందుబాటులో ఉన్న పంచాయతీ స్థలాన్ని ఇతర నిర్మాణానికి కేటాయించడంపై గ్రామస్థులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

**పంచాయతీ భవనం పునర్నిర్మించాలి**

ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో అక్కడ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. భవనానికి మరమ్మతులు చేపట్టడం లేదా అవసరమైతే నూతన భవనం నిర్మించి పంచాయతీ కార్యకలాపాలను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**స్థలం వినియోగంపై స్పష్టత ఏది?**

పంచాయతీకి సంబంధించిన స్థలంలో వీవో భవనం నిర్మాణానికి నిర్ణయం తీసుకోవడం వెనుక కారణాలను అధికారులు స్పష్టం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ముందుగా గ్రామపంచాయతీకి శాశ్వత భవనం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆ స్థలాన్ని ఇతర నిర్మాణానికి వినియోగించడం సమంజసమేనా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, పంచాయతీ స్థలం, ప్రతిపాదిత వీవో భవనం నిర్మాణంపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ముందుగా శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనాన్ని పునర్నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

# కొనరావుపేటలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**కొనరావుపేట,ఆగస్టు.12(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ,ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా బీజేపీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలను చేతపట్టుకొని బస్టాండ్ నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాలాజీ, మాట్లాడుతూ. జాతీయ జెండా దేశ సార్వభౌమత్వం ఐక్యత త్యాగాలకు




ప్రతీక అని అన్నరూ. యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ నివాసాలపై వ్యాపార సముదాయాలపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి దేశభక్తినీ చాటాలని కోరారు.మండలంలో ఇంటింటికి జాతీయ జెండాలను చేరవేసేలా నాయకులు కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, అజ్మీరాతండా సర్పంచ్ అజ్మీరా జయరాం,బిజెపి ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు,చీకటి మధు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సోషల్ మీడియా మండల కన్వీనర్ లంబ వేణు, సీనియర్ నాయకులు జింక వెంకటి, మోతుకు మోహన్,తీగల రవీందర్ గౌడ్, చల్ల జితేందర్ రెడ్డి, కదర్ల వికాస్,పొన్నం మహేష్, వేల్పుల మహిపాల్,పిల్లి వెంకటేష్, గొట్టే మహేశ్వరి,పొన్నం లక్ష్మీ,చౌటుపల్లి సరళ,సుదగోని సాయికృష్ణ,దుర్గ శంకర్, చౌటుపల్లి వెంకటేష్,అజ్మీరా వినోద్,మోతుకు భాను,గణేష్ రెడ్డి, అజయ్, మల్లేశం, తిరుపతి, అశోక్, కిషన్, శంకర్, ప్రశాంత్, ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన - సిపిఎం నేత

**చొప్పదండి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు చొప్పదండి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యు. శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని వసతులను, అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సేవలందిస్తున్నదని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఇతర సిబ్బంది ఉన్నప్పటికీ మహిళ డాక్టర్ లేకపోవడం వలన ప్రసూతి గర్భిణీ స్త్రీలకు చికిత్స అందించలేకపోతున్నారని చెప్పారు. రాత్రి పూట సేవలను పరిమితంగా అందిస్తున్నారని అన్నారు. పట్టణంలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణం జరిగిన ఇప్పటివరకు ప్రారంభించకపోవడం శోచనీయమని అన్నారు. ప్రైవేట్ వైద్యం చాలా ఖరీదుతో కూడుకున్నందున, ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ప్రజలకు వంద పడకల హాస్పిటల్ అందుబాటులోకి తేవాలని, తగిన స్టాఫ్ నర్స్ లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ,ప్రజలకు ఆర్థిక భారం తప్పించాలని సిపిఎం పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ చొప్పదండి మండల నాయకులు గంగిపల్లి కుమార్ పాల్గొన్నారు.



# పట్టణంలో కోతుల బెడద.. పాలకవర్గం వెంటనే స్పందించాలి

**ముస్తాబాద్, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి ):**



ముస్తాబాద్: పట్టణంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ పాలకవర్గం, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని కాంగ్రెస్ నాయకుడు సద్ది మధు ఆరో పించారు. పట్టణంలోని పలు కాలనీలు, ప్రధాన వీధుల్లో కోతులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని తెలిపారు.కోతులు ఇళ్లలోకి చొరబడుతూ ఆహార పదార్థాలను తీసుకెళ్లడంతో పాటు, రోడ్లపై తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు కోతుల కారణంగా బయటకు రావాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. కోతుల బెడద వల్ల ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి కాకుండా, ముందుగానే అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణ ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని పాలకవర్గం వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కోతుల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సద్ది మధు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, సమస్యను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన కోరారు.

# హుజూరాబాద్ అభివృద్ధికి అడ్డుకట్టగా కౌశిక్ రెడ్డి

- బల్మూర్ వెంకట్‌ను విమర్శించే స్థాయి మీ నాయకుడికి కూడా లేదు

- ఇల్లందకుంట మండల NSUI అధ్యక్షుడు పసునూతి అన్వేష్

ఇల్లందకుంట, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):

కమలాపూర్ మండలంలో జరిగిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఇల్లందకుంట చీఖ× మండల అధ్యక్షుడు పసునూతి అన్వేష్ అన్నారు.గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, మరమ్మతులు చేయించి నిరుపేద కుటుంబాలకు పట్టాలు అందించే కార్యాచరణ చేపట్టిందన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి భంగం కలిగించేలా కౌశిక్ రెడ్డి వ్యవహరించారని ఆరోపించారు. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కౌశిక్ రెడ్డి అడ్డుకట్టగా మారారని విమర్శించారు.

### బల్మూర్ వెంకట్‌పై విమర్శలు సరికాదు

కమలాపూర్ మండలానికి చెందిన కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్వేష్ తెలిపారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను నమ్మించి మోసం చేసి, పదవుల కోసం కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన విషయాన్ని గుర్తు చేశారు.కష్టపడుతున్న కాంగ్రెస్ కార్యకర్తల కోసం అనుక్షణం ఆలోచించే నాయకుడు బల్మూర్ వెంకట్ అని అన్నారు. ఉప ఎన్నికల సమయంలో ఫలితం ఎలా ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి పెద్దకొడుకులా, ప్రతి అవ్వకు మనవడిలా ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పోరాడుతున్నారని తెలిపారు.



### విమర్శలు చేస్తే సహించేది లేదు

బల్మూర్ వెంకట్‌తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తే సహించేది లేదని పసునూతి అన్వేష్ హెచ్చరించారు.

# వల్బాపూర్‌లో అన్నదమ్ముల భూ వివాదం..

- న్యాయం చేయాలంటూ అధికారులను వేడుకుంటున్న తమ్ముడు

వీణవంక, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి )



కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో అన్నదమ్ముల మధ్య భూ వివాదం తలెత్తింది. గ్రామానికి చెందిన శ్రీనివాస్, రవీందర్, దేవేందర్ ముగ్గురు అన్నదమ్ములకు సంబంధించిన భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు రవీందర్ తెలిపారు.తమ కుటుంబానికి సంబంధించిన భూమిలో రోడ్డు పక్కన ఉన్న భూమిని సక్రమంగా పంచుకోవాలని తాను కోరుతున్నప్పటికీ, తన అన్న శ్రీనివాస్ అందుకు అంగీకరించడం లేదని రవీందర్ ఆరోపించారు. దీంతో ఇరువురి మధ్య వివాదం మరింత ముదిరిందని ఆయన పేర్కొన్నారు.భూమికి సంబంధించిన రికార్డులను అధికారులు పరిశీలించి, ఇరువర్గాల వాదనలు విని న్యాయబద్ధంగా సమస్యను పరిష్కరించాలని రవీందర్ కోరుతున్నారు. "నాకు తగిన న్యాయం చేయాలి" అంటూ అధికారులను వేడుకుంటున్నారు.ఈ భూ వివాదంపై సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని భూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి, ఇరువర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

గంభీరావుపేట ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):


గంభీరావుపేట మండలం నర్మల గురుకుల పాఠశాలలో బుధవారం ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ అరుణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్, అరుణ, అఖిల్ ,పవిత్ర, శిరీష, ప్రిన్సిపాల్ సృజన, తో పాటు వైద్య సిబ్బందిసిబంది పాల్గొన్నారు..



# తొగర్రాయిలో బెల్ట్‌షాపులకు చెక్

సుల్తానాబాద్: ఆగస్టు 12( ప్రజా జ్యోతి)





గ్రామ ప్రజల ఆరోగ్య, ఆర్థిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని గ్రామంలో బెల్ట్‌షాపులను పూర్తిగా తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తొగర్రాయి సర్పంచ్ చిలుక స్రవంతి తెలిపారు. గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ఈ నెల 7న నిర్వహించిన గ్రామసభలో బెల్ట్‌షాపుల నిర్వహణకు వ్యతిరేకంగా తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు.గ్రామపంచాయతీ పరిధిలో ఎవరూ అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహించరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ హెచ్చరించారు. గ్రామసభ తీర్మానం మేరకు బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన సంబంధితులకు పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న అనంతరం కూడా అక్రమ మద్యం విక్రయాలు కొనసాగిస్తే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం2018లోని సెక్షన్ 132 ప్రకారం పోలీసుల సహకారంతో క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అక్రమ మద్యం విక్రయాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, అందుకే గ్రామంలో బెల్ట్‌షాపులకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఎక్సైజ్, పోలీసు, మండల పంచాయతీ అధికారులకు కూడా తెలియజేసినట్లు పేర్కొన్నారు.

# ఇల్లంతకుంట పి ఏ సి ఎస్ ఛైర్మన్ గా ఉట్కూరి వెంకటరమణ రెడ్డి

ఇలంతకుంట ఆగస్టు 12(ప్రజా జ్యోతి)




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట పీఏసీఎస్ చైర్మన్ గా ఊట్కూరి వెంకట రమణారెడ్డి, నీ నియమిస్తూ ప్రభుత్వం బుధ వారం రోజు ఉత్తర్వులు జారీచేసింది వైస్ చైర్మన్ గా యాస తిరుపతి, డైరెక్టర్లుగా సొల్లు కవిత, ఉప్పుల సంజీవరెడ్డి, సింగిరెడ్డి లక్ష్మి, కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, కోనేటి నర్సయ్య, ముక్కిస ఎల్లారెడ్డి, గుండా వెంకటేశం, ఎలుక అనిల్ కుమార్, ఏలేటి మాధవరెడ్డి, జాప బాల్ రెడ్డి, ఒగ్గు రమేశ్ నియామకయ్యారు.

# ఖబర్దార్ కౌశిక్‌రెడ్డి..

## - పద్ధతి మార్చుకోండి, హుజూరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపించండి
## - దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు

**ఇల్లందకుంట, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

కమలాపూర్‌లో ఇటీవల జరిగిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడిన తీరును ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రామారావు మాట్లాడుతూ.. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌బాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి కొంతమంది టీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని అన్నారు. ప్రతి సమావేశంలో కౌశిక్‌రెడ్డి వ్యవహరిస్తున్న ద్వంద్వ వైఖరి ప్రజలకు తలనొప్పిగా మారిందని పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, దీనిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా కౌశిక్‌రెడ్డి గెలిచి దాదాపు మూడేళ్లు కావస్తున్నా నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. ప్రణవ్‌బాబు ఆధ్వర్యంలో హుజూరాబాద్ అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని అన్నారు. "ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టే కౌశిక్‌రెడ్డి స్వేచ్ఛగా తిరుగుతున్నారు. మా మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జి, కాంగ్రెస్ పార్టీపై అవాకులు చవాకులు మాట్లాడటం మానుకోవాలి. లేదంటే కాంగ్రెస్ శ్రేణుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుంది" అని రామారావు



హెచ్చరించారు. గతంలో కమలాపూర్ మండలంలో కౌశిక్‌రెడ్డిపై కోడిగుడ్ల దాడి జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కౌశిక్‌రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష నేతలను అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానిస్తోందని చెప్పారని రామారావు గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్న వారికి రానున్న ఎన్నికల్లో హుజూరాబాద్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అంతేకాకుండా కౌశిక్‌రెడ్డి వ్యవహారశైలిపై ఆయన పార్టీకి చెందిన కొందరు నాయకులే పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని రామారావు పేర్కొన్నారు. "మీ పద్ధతి మార్చుకోండి.. హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించండి" అని కౌశిక్‌రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త గోలి కిరణ్, డీసీసీ కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరంగా బైక్ ర్యాలీ

**కొత్తపల్లి, ఆగస్టు 12( ప్రజాజ్యోతి)**

భారత్ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో బిజెపి హర్ ఘర్ తిరంగా అభియాన్ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నగరంలోని భారతీయ జనతా పార్టీ కొత్తపల్లి జోన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా భారీ తిరంగా బైక్ ర్యాలీని నిర్వహించారు. పద్మనగర్ నుండి ప్రారంభమైన ఈ భారీ తిరంగా బైక్ ర్యాలీ, పద్మనగర్, శాంతినగర్, రాజీవ్ నగర్, వీధుల గుండా సాగి చింతకుంట అంబేద్కర్ విగ్రహం వరకు అత్యంత ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం గారు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్ రావు హాజరయ్యారు. జాతీయ జెండాను చేతబూని, కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ బైక్ ర్యాలీని ముందుండి నడిపించారు. భారత్ మాతాకీ జై, వందేమాతరం అని నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరి గుండెల్లో జాతీయ భావం ఉప్పొంగేలా ఈ బైక్ ర్యాలీని తీర్చిదిద్దారు. ప్రతి ఒక్కరికి చేతుల్లో త్రివర్ణ పతాకాలను పట్టుకొని కదం తొక్కడం నగరవాసులను విశేషంగా ఆకర్షించింది. బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా చింతకుంటకు చేరుకొని అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం వందేమాతరం



గీతాన్ని, జాతీయగీతం జనగణమనను ఆలపించారు. జాతీయ సమైక్యతను, అఖండ భారత స్ఫూర్తిని చాటిచెప్పేలా జరిగిన ఈ తిరంగా బైక్ ర్యాలీ నగరంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునోటి హరీష్, కార్పొరేటర్లు వాసల్ రమేష్, వేముల చంద్రశేఖర్... బిజెపి నాయకులు ముంజేటి శివ, ఆడిచర్ల రాజు, సత్తిరెడ్డి, సదానందం, పూస అనిల్, కిరణ్, రాచకొండ కొమరయ్య, శ్రీకాంత్ నాయక్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## తప్పుడు సమాచారం, ప్రదేశ, వివరాల్లోవ్యత్యాసం,రెండుమున్సిపల్అనుమతులురద్దు

### - వేములవాడ మున్సిపల్ కమిషనర్

**వేములవాడ,ఆగస్టు,12:ప్రజాజ్యోతి.**

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని జగిత్యాల బస్‌స్టాండ్ గెజిట్ ప్రాంతం, సర్వే నంబర్ 853కు సంబంధించి చందుర్తి గ్రామం,మరియు మండలం రాజన్న సిరిసిల్లకు చెందిన దరఖాస్తు దారులకు జారీ చేసిన రెండు అనుమ తుల విషయమై, క్రింది సమాచారాన్ని తెలియజేయడమైనది. సంబంధిత రికార్డులను పరిశీలించిన ప్పుడు, దరఖాస్తుదారులు సమర్పించి న పత్రాల ఆధారంగా అనుమతులు జారీ చేయబడినప్పటికీ, వారు దరఖాస్తులో చూపించిన ప్రదేశం, అనుమతి పొందిన ప్రదేశం పరస్పరం సరిపోలడం లేదని గుర్తించబడింది. కావున, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ జారీ చేసిన మెమో నం. 7773/ప్లగ్.×××/2022, తేదీ 08-12-2022లోని మార్గ దర్శకాల ప్రకారం, దరఖాస్తుదారులు తమ వివరణను సమర్పించ వలసింది గా షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది. అయితే, నిర్ణీత గడువులోగా దరఖాస్తుదారుల నుండి ఎటువంటి సమాధానం అందలేదు. అందువల్ల, ఈ విషయాన్ని గమనించ గలరు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 176(9) ప్రకా రం, సంబంధిత అనుమతులను 12- 08-2026న రద్దు చేయడం జరిగింది. అనుమతుల కోసం చెల్లించిన రుసు ము మున్సిపాలిటీ ఖాతాలో నిలు పుదల చేయడం జరిగింది. ఈ చర్యలో మరెవరైనా ప్రమేయం లేదని గమనిం చగలరు. ప్రదేశ వివరాలు, జగిత్యాల బస్‌స్టాండ్ గెజిట్ వివరాల్లో ఉన్న తప్పు డు ప్రాతినిధ్యం, వ్యత్యాసం కారణంగా నే ఈ చర్య తీసుకోవాల్సి వచ్చింది. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, భవి ష్యత్తులో అనుమతుల కోసం సమర్పిం చే పత్రాలు ప్రదేశ వివరాలు పూర్తిగా స రైనవిగా ఉండేలా సహకరించవల సిం దిగా మునిసిపల్ కమిషనర్ కోరారు.

## ప్రణవ్‌బాబుపై విమర్శలు చేస్తే సహించం: కాంగ్రెస్

**జమ్మికుంట, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఓర్వలేకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో వివాదం సృష్టించారని కాంగ్రెస్ నాయకుడు దేశిని కోటి ఆరోపించారు. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరీ రమేష్ ఆధ్వర్యంలో బుధవారం వినాయక గార్డెన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ సహకారంతో నిరుపేదలకు ఇళ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ప్రణవ్‌బాబుపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. రాజకీయంగా ఎదుర్కోవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కౌశిక్‌రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని, ప్రణవ్‌బాబు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



# కవిపరశురాములకు లకు ఆత్మీయ సన్మానం...

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 12 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం రోజు ఇటీవల బాషా సాహిత్యం కృషి చేసిన పరిషత్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జాతీయ వాగ్దేవి విశిష్ట ప్రతిభ పురస్కారం అందుకున్నందుకు డాక్టర్ వాసర వేణి పరుశరాములు తెలంగాణ వివేక రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు ఎల్లారెడ్డిపేటలో శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా రచయిత సంఘం జిల్లా కార్యదర్శి దుంపెన రమేష్ మాట్లాడుతూ వాసర వేణి పరశురాములు ఢిల్లీలో పురస్కారం అందుకున్నందుకు గర్వ రణంగా ఉందని భవిష్యత్తులో ఇంకా మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో దుంపిన రమేష్, బండారు బాల్రెడ్డి ,ఖానాపూర్ లక్ష్మణ్ ,రొడ్డ రామచంద్రం ,మద్దుల బుగ్గారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చిరుత దాడిలో మృతి చెందిన లేగదూడకు నష్టపరిహారం అందించిన మున్సిపల్ చైర్మన్

**వేములవాడ,ఆగస్టు,12:ప్రజాజ్యోతి.**



వేములవాడ పట్టణంలోని 15వ వార్డు హన్మక్కపల్లికి చెందిన రైతు రోమాల భూమయ్య లేగదూడపై గత ఆరు నెలల క్రితం చిరుతపులి దాడి చేసి చంపగా, బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 25 వేల నష్టపరిహారాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు బుధవారం అందించారు., ప్రభుత్వ విప్, శాసనసభ్యులు, ఆది శ్రీనివాస్ సహకారంతో, అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ మహమ్మద్ జలీల్‌తో కలిసి చైర్మన్ ఈ పరిహార చెక్కును రైతుకు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ… “చిరుతపులి దాడిలో లేగదూడ మృతి చెందడం ఎంతో బాధాకరమని, నాడు సంఘటనా స్థలాన్ని పరిశీలించి రైతుకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో ఈ పరిహారాన్ని అందజేశాం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకుంటాం“ అని రైతులకు హామీ ఇచ్చారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించినందుకు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, అటవీ శాఖ అధికారులకు బాధిత రైతు భూమయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు ఫిర్ మహమ్మద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - కరీంనగర్ జిల్లా కేంద్రంలో - ఏ ఐ ఎస్ బి పోస్టర్ ఆవిష్కరణ
## - మాదకద్రవ్యాలను అరికడుదాం బంగారు భవిష్యత్తుకు బాట వేద్దాం
## - ఏ ఐ ఎస్ బి ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్

**కొత్తపల్లి / ఆగస్టు 12,( ప్రజా జ్యోతి )**



మాదకద్రవ్యాలను అరికడుదాం బంగారు భవిష్యత్తుకు బాట వేద్దాం మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం అనే నినాదంతో రూపొందించిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ నూతన పోస్టర్ ను కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఆధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు విద్యార్థిని ,విద్యార్థులు బానిసలుగా మారకూడదు అని హితవు పలికారు. విద్యార్థిని విద్యార్థులు మహనీయుల స్ఫూర్తితో ముందుకు వెళ్లి ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆ దిశగా ప్రయత్నం చేయాలని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు ఎంతోగాను కృషి చేసి భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహోన్నత నాయకులు అని వారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు చేసిన పోరాటం చాలా గొప్పదని పేర్కొన్నారు. డ్రగ్స్ ,గంజాయి లాంటి మత్తు పదార్థాలతో జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని ప్రతి ఒక్కరూ భవిష్యత్తు ప్రణాళికతో విద్యలో పోటీపడి ఉన్నత ర్యాంకులు సాధించాలని తద్వారా ఎంచుకున్న మార్గాల వైపు పయనిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్, గణేష్, సురేష్, రాహుల్, శ్రీకర్,శ్రేయాస్, బిట్టు, మణి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం ముందు పురుగుల మందు తాగిన రైతు

**సుల్తానాబాద్, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి)**



మండలంలోని కదంబపూర్ గ్రామానికి చెందిన రైతు గోస్కుల రవీందర్ తహసిల్దార్ కార్యాలయం ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే కదంబ పూర్ గ్రామంలో సర్వే నంబర్ 264 లో 20 గుంటల పట్టా భూమి ఉన్న రవీందర్ గత కొంతకాలంగా పక్కనే ఉన్న చింతల రాఘవ రెడ్డి భూమి సర్వే నంబర్ 246, 249, 250 పక్క పక్కన భూములు ఉన్నాయని గతంలో రాఘవరెడ్డి ఇద్దరి భూముల మధ్య నక్షకు త్రోవ ఉందని ఆర్ ఐ, డి ఐ లకు సర్వేకు దరఖాస్తు చేసుకోగా అధికారులు కొలతలు చేసి నక్షకు ఉన్న దారిని ధృవీకరించడంతో రాఘవరెడ్డి త్రోవ కు మట్టి పోస్తుండగా గోస్కుల రవీందర్ ఆడుకోవడంతో కేసు సైతం నమోదయిందని ఎస్సై తెలిపారు. రెవెన్యూ అధికారుల రికార్డు ప్రకారం దారి ఉందని తాసిల్దార్ సైతం వివరించారు. అయినప్పటికీ రవీందర్ భూమి తనదేనంటూ వాదిస్తూ తాసిల్ కార్యాలయం ముందు పురుగుల మందు తాగడంతో హుటాహుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# క్రీడా పోటీలను ప్రారంభించిన సర్పంచ్ మహేష్

**ధర్మారం,ఆగస్టు12(ప్రజా జ్యోతి):**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ధర్మారం మండలం కమ్మరిఖాన్ పేట గ్రామ పాఠశాలలో బుధవారం వివిధ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ క్రీడా పోటీలను ప్రారంభించి విద్యార్థులకు ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ,ఐక్యత,దేశభక్తి భావాలను పెంపొందించడమే ఈ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు.క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచే విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేస్తానని సర్పంచ్ మహేష్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ లైబ్రరీ దినోత్సవం సందర్భంగా లైబ్రరియన్ శంకర్ బాబు ను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయ బృందం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 12( ప్రజా జ్యోతి)



నేషనల్ లైబ్రరీ దినోత్సవం సందర్భంగా ఈరోజు తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల, వేములవాడలి లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి. లక్ష్మీనారాయణ మరియు ఉపాధ్యాయ బృందం కలిసి పాఠశాల లైబ్రరీకి పూలమాలలు వేసి, దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పుస్తకాలే మన నిజమైన సంపద. చదవడం వల్లనే జ్ఞానం, క్రమశిక్షణ పెరుగుతుంది. ప్రతి విద్యార్థి రోజుకు కనీసం 30 నిమిషాలు లైబ్రరీకి వచ్చి పుస్తకాలు చదవాలి అని విద్యార్థులకు సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు నేషనల్ లైబ్రరీ, కోల్‌కతా చరిత్ర గురించి, పుస్తక పఠనం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం లైబ్రరీలోని కొత్త పుస్తకాలను పరిశీలించి, లైబ్రేరియన్ శంకర్ బాబు సేవలను అభినందించి సత్కరించారుకార్యక్రమంలో విద్యార్థులు పుస్తకాల ప్రాముఖ్యతపై ప్రసంగాలు, వ్యాసాలు చదివారు. పుస్తక ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. చివరగా చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతులుగా అందజేశారు.ముగింపు చదువు జ్ఞానం భవిష్యత్తు అనే నినాదంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆమ్ ప్రాజెక్టు కింద ఎల్లారెడ్డిపేటకు రోడ్లు మంజూరి.....

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలకు ఆం ప్రాజెక్ట్ కింద తారు రోడ్డు పునర్నిర్మాణం కొరకు నిధులు మంజూరు అయినట్టు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య బుధవారము తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపూర్ నుంచి కొండాపూర్ కు ఐదు కిలోమీటర్ల దూరం ,రాగట్లపల్లి నుండి నారాయణపూర్ కు మూడు కిలోమీటర్లు ,కిషన్ దాస్ పేట నుండి కోరుట్లపేట వరకు 7 కిలోమీటర్లు ,తిమ్మాపూర్ పిడబ్ల్యు రోడ్డు నుండి వయా గుండారం వరకు 5 కిలోమీటర్లు పోతిరెడ్డి పల్లె నుండి ధర్మారం వరకు 6 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్టు తెలిపారు. ఈ తారు రోడ్డు నిర్మాణం నాణ్యతాపూర్వకంగా జరుగుతుందని 15 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండడానికి రోడ్డును కాపాడే బాధ్యతను కాంట్రాక్టర్ కి ఉంటుందన్నారు .సిరిసిల్ల నియోజకవర్గంలో రోడ్లు దెబ్బతిన్నాయని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి రోడ్లు మంజూరు చేయించుటకు కృషి చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు

# కుటుంబ కలహాలతో ఇంటి నుంచి వెళ్లిపోయిన వ్యక్తి పోలీసుల చొరవతో కుటుంబ సభ్యులకు అప్పగింత

కరీంనగర్ క్రైం, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):




కుటుంబ కలహాలతో ఇంటి నుంచి వెళ్లిపోయిన వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు గుర్తించి బుధవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు,కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తీగలగుట్టపల్లి హనుమాన్‌నగర్‌కు చెందిన గోచిపాకల శ్రీనుబాబు (26) కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు,నెల్లూరు జిల్లా కావలికి చెందిన స్వర్ణను ప్రేమ వివాహం చేసుకున్న ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబ విషయాలపై భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో శ్రీనుబాబు ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు.అనంతరం కడప, గుంటూరు,విజయవాడ,నెల్లూరు ప్రాంతాల్లో కూలీ పనులు చేసుకుంటూ జీవించాడు.అతని ఆచూకీ తెలియకపోవడంతో భార్య మే 9న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.శ్రీనుబాబు ఆచూకీ కోసం పోలీసులు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆంధ్రరాయలసీమ ప్రాంతాల్లో అతని ఫొటోతో పత్రికా ప్రకటనలు విడుదల చేశారు.ఈ ప్రకటనను చూసిన ఓ వ్యక్తి శ్రీనుబాబును గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు.దీంతో పోలీసులు ఫోన్ ద్వారా అతని ఆచూకీని నిర్ధారించి.స్థానిక పోలీసుల సహాయంతో కరీంనగర్‌కు తీసుకువచ్చారు.విచారణలో కుటుంబ సభ్యులతో గొడవ కారణంగా మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు శ్రీనుబాబు తెలిపాడు.తనపై మిస్సింగ్ కేసు నమోదైన విషయం తనకు తెలియదని ఇద్దరు పిల్లలను చూడాలనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు పేర్కొన్నాడు.అనంతరం శ్రీనుబాబు భార్యను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి భార్యాభర్తలకు కౌన్సెలింగ్ నిర్వహించారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కుటుంబంతో కలిసి సంతోషంగా జీవించాలని పోలీసులు సూచించి భార్యాభర్తలను కలిపి వారి ఇంటికి పంపించారు.

# ఆలయ నూతన కమిటీ ఏర్పాటు

ధర్మారం,ఆగస్టు12(ప్రజా జ్యోతి న్యూస్):

బొట్లవనపర్తి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి నూతన కమిటీని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా బొట్ల సంపత్, వైస్ చైర్మన్‌గా ఆకారి మహేష్, క్యాషియర్‌గా బొంగాని సత్యం,కార్యదర్శిగా వాల్క నారాయణ, ప్రధాన కార్యదర్శిగా మోట పలుకుల రాజేశం, ప్రచార కార్యదర్శిగా రెడ్డపాక రాజు ఎంపికయ్యారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా తుడీ సంపత్, పసుపునూటి శంకరయ్య, మా దేవుని రాము, దోనూరి చంద్రమౌళి, రేవెళ్లి సుధాకర్లను నియమించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ ఆధ్యాత్మిక కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.




# ఎస్సారెస్పీ భూములు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు

## - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 12( ప్రజాజ్యోతి )



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)కు సంబంధించిన భూములు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.బుధవారం సాయంత్రం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఎల్‌ఎండీ రిజర్వాయర్‌కు సంబంధించి ముంపునకు గురైన ఎస్సారెస్పీ భూములను కలెక్టర్ పరిశీలించారు. ఆయా భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూముల విస్తీర్ణం, హద్దులు, ప్రస్తుత పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సారె-స్పీకి సంబంధించిన భూములు కబ్జాలు, అక్రమ ఆక్రమణలకు గురికాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూముల హద్దులను స్పష్టంగా గుర్తించి, రికార్డులను క్షేత్రస్థాయి వివరాలతో సరిపోల్చుకోవాలని సూచించారు.ఎస్సారెస్పీ భూముల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఆక్రమణలకు అవకాశం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ముందస్తు చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ షర్మిల కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ రాజేష్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష - ..అవసరాలకు అనుగుణంగా సిబ్బంది నియామకం, సర్దుబాటు పూర్తి చేయాలి - .ఆసుపత్రుల్లో పారిశుధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి - .పెద్దపల్లి ఐడీఓసీలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ఈ, ఆగస్టు-12 ప్రజా జ్యోతి;**

జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో వైద్య సేవలకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియను అవసరాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని అవసరమైన ఆసుపత్రులకు సర్దుబాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాలు, వార్డులు, వైద్య గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి తక్షణమే చికిత్స అందేలా చూడాలని తెలిపారు.వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలిఆసుపత్రుల్లో ఉత్పత్తయ్యే బయోడిగ్రేడబుల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయిలో సమస్య పరిష్కారమయ్యే వరకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా వ్యర్థాలను సురక్షితంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ వ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వైద్య సేవల సంబంధిత ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పవిత్ర,డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

## - కార్పొరేటర్ బండారి వేణు ఇంటి ముట్టడికి బీఆర్ఎస్ శ్రేణుల యత్నం అరెస్ట్

## - కార్పొరేటర్ పై బిఆర్ఎస్ నేత పోలీసులకు ఫిర్యాదు...

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):**

మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై కార్పొరేటర్ బండారి వేణు చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలు కరీంనగర్‌లో రాజకీయ వేడిని పెంచాయి.ఎమ్మెల్యేపై అవమానకరంగా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో బుధవారం బండారి వేణు ఇంటిని ముట్టడించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.బండారి వేణు వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉండటంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు.బండారి వేణు ఇంటి వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు పరస్పరం గౌరవాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడంలో అభ్యంతరం లేకపోయినా,వ్యక్తిగతంగా అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



**బండారి వేణుపై పోలీసులకు ఫిర్యాదు...**



కార్పొరేటర్ బండారి వేణుపై మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై బండారి వేణు చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు హద్దులు దాటి మాట్లాడకుండా సంయమనం పాటించాలని ఆయన కోరారు. వారి కుటుంబ వ్యవహారాల్లోకి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను లాగి బండారి వేణు చేరిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పొన్నం అనిల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఘటనకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.ఉద్రిక్తంగా మారిన పరిస్థితులు బండారి వేణు ఇంటిని ముట్టడించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు భారీగా మోహరించి నాయకులు, కార్యకర్తలను అడ్డుకున్నారు. అనంతరం పలువురిని అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.ఈ ఘటనతో కరీంనగర్ రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు, వాటికి బీఆర్ఎస్ శ్రేణుల నిరసన, పోలీసుల అరెస్టులు, బండారి వేణుపై అందిన ఫిర్యాదు వంటి పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ప్రస్తుతం పోలీసులు ఫిర్యాదు, ఘటనకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్న నేపథ్యంలో తదుపరి చర్యలపై ఉత్కంఠ నెలకొంది.వారి మధ్య వివాదం మరింత ముదరకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

# అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర




- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకై గౌడ కల్లుగీతన్నలు పోరాటాలకు సిద్ధం కావాలి.
- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు- ఎం వి రమణ

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా జ్యోతి )**

కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షు లు ఎం.వి .రమణ అన్నారు.ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద యాత్ర బృందం సభ్యులు బూడిది గోపి అధ్యక్షతన జరిగిన అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర కు సిరిసిల్ల టౌన్ గౌడ్ అన్నలు పక్షాన ఘన స్వాగతం పలకడం జరిగింది దీనిలో భాగంగా సిరిసిల్ల కౌన్సిలర్ బొల్లం వైష్ణవి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు పెంచుతామని ఎక్స్గ్రేషియా 10 లక్షలు ఇస్తామని అవి కూడా నెల రోజుల లోపే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పారు కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని అన్నారు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా 20 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినప్పటికీ ఇవ్వలేదని అన్నారు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కొత్తగా ఎవరి దరఖాస్తులు స్వీకరించడం లేదని అన్నారు మేము కొత్తగా కోరికలు ఏమి కోరడం లేదని మీరిచ్చిన వాగ్దానాలే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ఇస్తుందన్నారు రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన వాళ్ళు 2 లక్షల 30 వేల మంది ఉండగా కేవలం 30 వేల మందికే ఇచ్చారని అన్నారు వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు నందనములోని నీరా ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25 కోట్లు, సంక్షేమానికి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు.ఆగస్టు 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని వారు డిమాండ్ చేశార ఈకార్యక్రమంలో యాత్ర బృందం సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య గైని వెంకన్న బండ కింది కుమార్ సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్స్ బుర్ర నారాయణ బొలగం వైష్ణవి నాగరాజు బుర్ర మల్లికార్జున్ పాల్గొన్నారు.బస్సు యాత్ర కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ హాజరయ్యి మద్దతు ప్రకటించారు

---

## ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు.....

- జిల్లా రవాణా శాఖ శ్రీనివాస్....

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 12(ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో బుధవారం రోజు రోడ్డు భద్రత అవగాహన సదస్సును విద్యార్థిని ,విద్యార్థులకు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ అధికారి డి టి ఓ డి శ్రీనివాస్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరాజ్ వర్మ ,సిఐ వెంకటేష్, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ల్ ప్రధాన ఉపాధ్యాయులు మనోహరాచారి,సర్పంచ్ ఎలగేంద్ర నర్సింహులు ఉపాధ్యాయులు మోటార్ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు బాబు మండలంలోని ఆటో డ్రైవర్లు వస్తూ డ్రైవర్లు విద్యార్థులు పాల్గొన్నారు. భద్రత అవగాహన సూచనలు సలహాలను నియమ నిబంధనలను వారికి తెలియజేశారు.



## ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం.. ఇద్దరిపై కేసు నమోదు

**కథలాపూర్, ఆగస్టు 12(ప్రజాజ్యోతి):**

తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గిర్దవర్ రవీందర్‌పై దౌర్జన్యానికి పాల్పడి, దురుసుగా ప్రవర్తించిన ఘటనపై ఇద్దరిపై కేసు నమోదైంది. కాంట్రాక్టర్ వెంకట నర్సింగరావు, పృథ్వీధర్ రావు ఇసుక రవాణా అనుమతి కోసం కార్యాలయానికి రాగా, అనుమతి తమ పరిధిలో లేదని అధికారులు తెలిపారు. దీంతో ఆగ్రహించిన వారు రవీందర్‌ను దూషిస్తూ విధులకు ఆటంకం కలిగించి, చేతులతో నెట్టివేసి బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికిరణ్ తెలిపారు.

## సీఎంఆర్ రైస్ సరఫరా గడువు లోగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ బి శ్రీరాములు
- సిఎంఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-12 ప్రజా జ్యోతి;**



రబీ 2024-25 సీజన్ కి సంబంధించి సీఎంఆర్ రైస్ సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ బి శ్రీరాములు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ బి శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో సిఎంఆర్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ,లి రబీ 2024-25 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సకాలంలో అందించాలని, సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని రైస్ మిల్లులలో ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా త్వరితగతిన సి.ఎం.ఆర్. ను గడువు లోగా పూర్తి చేయుటకు ఎఫ్.సి. ఐ అధికారులకు సూచించారు. రైస్ మిల్లర్లకు సంబంధించి రోజువారీగా రిజిస్టర్ నమోదు చేయాలని, గన్ని సంచుల కోతలు, నెంబర్స్ నమోదు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు పారమిత విద్యార్థులు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 12( ప్రజాజ్యోతి )**



స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు14వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో బంగారు, రజిత పతకాలు సాధించి జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఈ నెల 8 నుండి 10 వరకు చొప్పదండి లోని రాష్ట్ర తైక్వాండో క్రీడా సమాఖ్య అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల తైక్వాండో ఛాంపియన్ షిప్ పూమ్‌సే విభాగంలో పారమిత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న షేక్ ఆరిఫ్ పాషా, ఆసంపల్లి శ్రీమాన్, సామల యశ్వంత్ బంగారు పతకాలు సాధించగా, 5 వ తరగతి చదువుతున్న బర్రె మాన్య షెర్లిన్, గిట్టవేని రిశ్విక్ రజిత పతకాలు సాధించారు. వీరిలో ఆసంపల్లి శ్రీమాన్, సామల యశ్వంత్, గిట్టవేని రిశ్విక్, అక్టోబర్ 2 నుండి 4 వరకు ఇండోర్ మధ్యప్రదేశ్ లో, మధ్యప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించబోవు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలో పతకాలు సాధించిన వీరిని పాఠశాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత , అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు , ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయు కోచ్ నరేడ్ల కిరణ్ కుమార్ లు అభినంధించారు .

# గురుకుల విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

**ముస్తాబాద్, ఆగస్టు 12: ( ప్రజా జ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవివెంకటేశ్వరరావు దంపతులు క్రీడా సామగ్రిని అందజేశారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 4 వాలీబాల్‌లు, 4 ఫుట్‌బాల్‌లు, 2 క్రికెట్ కిట్లు, 2 వాలీబాల్ నెట్‌లు, హెల్మెట్లను పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ మండల ఎస్సై జ్యోతి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి సురేందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎదగంటి నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్, పరిధిపేట వెంకటేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవివెంకటేశ్వరరావు దంపతులకు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్



చైర్మన్ కోమటి రాజమల్లు ఈ విషయాన్ని వివరించడంతో, వారు స్పందించి మంచి మనసుతో విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఈ క్రీడా సామగ్రి ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల కోసం క్రీడా సామగ్రిని అందించిన చిట్నేని మాధవివెంకటేశ్వరరావు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పారిశుధ్యం వల్ల ప్రజలు రోగాల బారిన పడతారు

## - సర్పంచ్ బంగారు రమేష్.

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

పారిశుద్ధ్యం పేరుకు పోతే ఈగలు దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని సర్పంచ్ బంగారు రమేష్ అన్నారు. ప్రజలు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. మండల పరిషత్ కార్యాలయం. ముందు గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న పారిశుద్ధ కార్యక్రమాన్ని. బుధవారం రోజున ఆయన పరిశీలించారు. ఈయన వెంట జనగామ అన్వేష్ తదితరులు ఉన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు తక్షణమే మరమ్మతులు

## - కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 12(: ప్రజాజ్యోతి )**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఆరెపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు అవసరమైన మరమ్మతు పనులను తక్షణమే చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి ఆరెపల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కలెక్టర్ చిత్రా మిశ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ షర్మిల, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ రెవెన్యూ అధికారులతో కలిసి ఇళ్ల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, ప్రస్తుత పరిస్థితి, మిగిలి ఉన్న పనులు, అవసరమైన మరమ్మతులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లలో ఎక్కడెక్కడ మరమ్మతులు అవసరమో గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణ పనులు చేపట్టిన సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులను పిలిపించి ఇళ్ల ప్రస్తుత పరిస్థితిపై పూర్తి వివరాలు సేకరించాలని కలెక్టర్



సూచించారు. అవసరమైన చోట నాణ్యతతో కూడిన మరమ్మతులు చేపట్టి ఇళ్లను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు విద్యుత్, నీటి సరఫరా, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ఇళ్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిరుపయోగంగా ఉండకుండా అవసరమైన పనులను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# మండలంలో గ్రామలలోని సమస్యలపై సర్పంచులతో ఎంపీడీవో సమావేశం..

**ముత్తారం ఆగస్టు,12 (ప్రజా జ్యోతి)**

బుధవారం రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లతో, పంచాయతీ కార్యదర్శులతో మరియు వి. బి. జి. రామ్. జి. సిబ్బందితో చేయూత కొత్త పింఛన్లు, జలసిరి ఫార్మ్ పాండ్ పనులు, జి ఎస్ ఏ పి, జి పి డి పి, లేబర్ రిపోర్టు, పారిశుధ్యం, మిషన్ భగీరథ త్రాగునీరు, పైప్ లైన్ సమస్యలకు సంబంధించి సమీక్షా సమావేశము నిర్వహించి సర్పంచులకి గ్రామాలలోని సమస్యలపై పలు సూచనలు చేశారు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై స్పందించాలని సమస్యలపై స్పందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎం. పీ. ఓ, పంచాయతీ కార్యదర్శులు వి.బి. జిల్లా. రామ్. జి సిబ్బంది పాలుగొన్నారు.



# వాతావరణ మార్పులపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

## - రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. విజయ్ భాస్కర్

**జగిత్యాల రూరల్, ఆగస్టు12 (ప్రజాజ్యోతి):**

వాతావరణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో జగిత్యాల రూరల్ మండలంలోని తక్కలవల్లి, సోమనుపల్లి, గుట్ట రాజపల్లి మరియు కల్లెడ గ్రామాల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించింది. ఈ సందర్భంగా వివిధ పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి నాట్లు వేసేటప్పుడు కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలని, ముదిరిన మొక్కల పైభాగాలను కత్తిరించడం ద్వారా మంచి పెరుగుదలతో పాటు చీడపీడలను అరికడవచ్చని సూచించారు. పత్తి లో రసం పీల్చే పురుగుల నివారణకు లీటరు నీటికి ఏసిఫేట్ (1.5 గ్రా) లేదా క్లోరోపైరిఫాస్ (2.0 మి.లీ) తో పాటు వేపనూనె (5 మి.లీ) కలిపి పిచికారీ చేయాలి. లేదా కాండపు బొట్టు పెట్టే పద్ధతి (1:4 నిష్పత్తిలో మోనోక్రోటోపాస్ - నీరు లేదా 1:20 నిష్పత్తిలో ఇమిడాక్లోప్రిడ్ - నీరు) ద్వారా 45 మరియు 60 రోజుల్లో



పురుగులను అణచివేయవచ్చు. మక్కజొన్న లో కత్తెర పురుగు నివారణకు లీటరు నీటికి క్లోరాంత్రినిప్రోల్ (0.4 మి.లీ) కలిపి పిచికారీ చేయడంతో పాటు, ఎకరాకు 10 చొప్పున లింగాకర్షక బుట్టలు (ఫెరోమోన్ ట్రాప్స్) ఏర్పాటు చేయాలి. ఖాళీగా ఉన్న భూముల్లో ఆరుతడి పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ మరియు కూరగాయలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్, పాక్స్ సీఈవో శేఖర్ మరియు అభ్యుదయ రైతులు సుమలత, రేణుక, రాజమల్లు, బుచ్చయ్య, మహేష్ రావు, రాజు, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం

కొడిమ్యాల,ఆగస్ట్ 12,(ప్రజాజ్యోతి):




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకానికి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు.ఈ నెల 11 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు బుధవారం వెల్లడించారు. అర్హులైన వారు తమ గ్రామపంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులతో పాటు కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ చికిత్స పొందుతున్న వారు,తలసేమియా,సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా వర్గాలకు సంబంధించిన అర్హతలు, ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుతో జత చేయాలని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించబోమని స్పష్టం చేశారు. అర్హులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

# భీమారంలో బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

భీమారం: ఆగస్టు 12 ప్రజా జ్యోతి

భారతీయ జనతా పార్టీ భీమారం మండల అధ్యక్షులు నాగం శివకుమార్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగం శివకుమార్ తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముంజ శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి, సర్పంచులు ఏనుగుల లచ్చయ్య, దుంపల మనోజ్ రెడ్డి, కోటగిరి లింగం గౌడ్, ఉపాధ్యక్షులు గోపు సాయిరెడ్డి, సంతోష్, తిరుపతి దుంపేట, సీనియర్ నాయకులు జగన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, శ్రీనివాస్, నరేష్, వంశీ, రాజేశం, మురళి, గంగారం, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మేడిపల్లిలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ మాజీ సైనికుడికి ఘన సన్మానం

మేడిపల్లి ఆగస్టు 12 ప్రజా జ్యోతి



రానున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ ఐక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని, జాతి ఐక్యతను, దేశ గౌరవాన్ని పెంపొందించాలన్నారు. దేశ ప్రయోజనాల కోసం బీజేపీ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మేడిపల్లి గ్రామానికి చెందిన భారత సైన్యంలో సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన మెట్టు ప్రకాష్ ను నాయకులు ఘనంగా సన్మానించారు. పూలమాల వేసి శాలువాతో సత్కరించి ఆయన సైనిక సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఎస్.ఎన్. రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోస్కి మధు, దొంగ రాజు, సర్పంచులు తొగరి రాజమణి-లక్ష్మీపతి, తోపారపు శ్రావణి-రవికుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాచర్ల హనుమాన్లు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మేదరి శ్యామ్, యువ మోర్చా అధ్యక్షులు దాసరి రఘు, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో ఏకాగ్రత.. మానసిక ప్రశాంతత : ప్రగతిలో విద్యార్థులకు ఆనాపానసతి ధ్యానం

రాయికల్,ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)



విద్యార్థుల్లో ఏకాగ్రత, మైండ్‌ఫుల్‌నెస్, మానసిక ప్రశాంతతను పెంపొందించేందుకు రాయికల్‌లోని ప్రగతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో 9వ,10వ తరగతి విద్యార్థులకు ధ్యాన విద్యార్థి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆనాపానసతి ధ్యానంపై అవగాహన కల్పించి, ధ్యాన సాధన చేయించారు.ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండటంతోపాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, ఆలోచనలను క్రమబద్ధీకరించుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, మైండ్‌ఫుల్‌నెస్‌ను పెంపొందించుకోవడంలో ఎంతో దోహద పడుతుందని విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మనస్సుతో చదువుపై దృష్టి కేంద్రీకరించేందుకు ధ్యానం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రగతి హైస్కూల్ ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో విద్యా ప్రగతితోపాటు మానసిక వికాసం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ప్రతిరోజూ కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించడం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు నిత్యం ధ్యానం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలి






రాయికల్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)

సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని గ్రంథాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ సభ్యులు పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రపరచారు.సమాజ సేవలో యువతను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నాము అన్నారు.అనంతరం గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయానికి కాంపిటేటివ్,పఠన పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,బొడ్డం అంజిరెడ్డి, బొమ్మకంటి నవీన్,ఆడెపు రాం ప్రసాద్,గంట్యాల ప్రవీణ్,పులి రమేష్,గ్రంథాలయ నిర్వాహకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న చెట్లు.పొంచి ఉన్న ప్రమాదం

కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం నుండి గంగారం గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా పెట్టిన చెట్లు ఏపిగా పెరగగా. కొన్ని చెట్లు ఎండిపోయి వర్షాకాలం వస్తే గాలి వానలకు రోడ్డుపై విరిగిపడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందుల గురికావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే గాలి వానలకు ఎవరిపై చెట్లు పడతాయోనని వాహనదారులు . ఈ దారిలో వెళ్లేందుకు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాకాలం వస్తే చెట్లు రోడ్డుపై విరిగిపడి వాహనాల రాకపోకల కు ప్రతి యేట అంతరాయం కలుగుతుంది .ఆ చెట్లు విరిగిపడడం స్థానిక ప్రజాప్రతినిధులు తొలగించడం అనివాయితీగా మారింది. చెట్లు ఏపుగా పెరగడమే కాకుండా కొన్ని చెట్లు ఎండిపోయాయి. ఎండిపోయిన చెట్లు ఎప్పుడు ఇరిగిపడతాయోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్య తీసుకొని చెట్లను తొలగించి వాటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటాలని ఆయా గ్రామాల ప్రజలు. వాహనదారులు. ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# మచ్చుపేట ప్రాథమిక పాఠశాలకు లైబ్రరీ బుక్ రాక్, బ్లాక్ బోర్డు బహుకరణ..

- సొంత గ్రామం పై మమకారం తో
- డాక్టర్ అరకటి రవీందర్ యాదవ్ విరాళం..



ముత్తారం ఆగస్టు12 (ప్రజా జ్యోతి)

పుట్టిన గ్రామంపై మమకారంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుపై బాధ్యతను చాటుకుంటూ డాక్టర్ అరకటి రవీందర్ యాదవ్ నాగలక్ష్మి దంపతులు మండలం లోని మచ్చుపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు విరాళం అందించారు. పాఠశాలకు లైబ్రరీ బుక్ ర్యాక్, బ్లాక్‌బోర్డు అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు అనే భావనతో అందించిన ఈ సహకారం పాఠశాల విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు, ఉపాధ్యాయులకు బోధనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడనుంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదని,సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామస్తులు పేర్కొన్నారు.దాతలు, పూర్వ విద్యార్థులు, సేవాభావం కలిగిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలలకు తమవంతు సహకారం అందిస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు మరింత భరోసా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయురాలు రమ్య, అంగన్‌వాడీ టీచర్ కళావతి, ఆశా వర్కర్ లత,వార్డు సభ్యుడు సాగర్, మాజీ సర్పంచ్ మెడగొని సతీష్, తాళ్లపెల్లి యుగంధర్, బక్కతట్ల చంద్రశేఖర్,బక్కతట్ల కుమార్, తోడేటి నాగరాజ్, ఎంఆర్పీ గొర్ల కుమార్, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మచ్చుపేట ప్రాథమిక పాఠశాల కుటుంబం తరపున డాక్టర్ అరకటి రవీందర్ యాదవ్,నాగలక్ష్మి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారు అందించిన సహకారం విద్యార్థుల అభ్యున్నతికి చిరస్మరణీయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# మోడల్ స్కూల్‌లో 'స్టూడెంట్ పాలిటిక్స్'




కొడిమ్యాల, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):



మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థి ఎన్నికలు సందడిగా జరిగాయి. సాధారణ ఎన్నికలను తలపించేలా నిర్వహించిన ఎన్నికల్లో హెడ్ గర్ల్‌గా వి. అక్షర, హెడ్ బాయ్‌గా సీహెచ్ లోకేశ్ విజయం సాధించారు. స్పోర్ట్స్ కెప్టెన్‌గా రాంచరణ్ ఎంపికయ్యారు.అలాగే రవీంద్రనాథ్ ఠాగూర్, శకుంతలాదేవి, సీవీ రామన్, అబ్దుల్ కలాం గ్రూపుల కెప్టెన్లుగా శ్రీనిధి, వైష్ణవి, సుశాంత్, వర్షిత్ ఎన్నికయ్యారు. విజేతలకు ప్రిన్సిపాల్ లావణ్య అభినందనలు తెలిపి, విద్యార్థుల సమస్యల పరిష్కారం, పాఠశాల కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్ ఆగస్టు 12(ప్రజా జ్యోతి)

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. బుధవారం మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని గర్రెపల్లి గ్రామంలో సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకులా కళాశాల లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ప్రజలకు పలు చట్టాల గురించి వివరించారు. అనంతరం జడ్జి దుర్గం గణేష్, న్యాయవాదులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోద్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, , న్యాయవాదులు గుడ్ల వెంకటేష్, బొబ్బిలి శ్యామ్, వేముల స్నేహ, ఆకారపు రామకృష్ణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బొక్కలవాగు నీటి ప్రవాహంలో పడి గొర్రెల కాపరి రాజు మృతి

- కూతురుని కాపాడిన యువకులు

మంథని, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):

మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేటకు చెందిన పర్శావేన రాజు యాదవ్ (47) గొర్రెల కాపరి మృతి చెందగా ఆయన కూతురు అలేఖ్యను యువకులు కాపాడారు. బోయిన్‌పేటకు చెందిన రాజు వృత్తి రీత్యా గొర్రెల కాపరి కావడంతో గొర్రెలను మేపడానికి తన కూతురు అలేఖ్య తో కలిసి బుధవారం వెళ్లాడు. ఈ క్రమంలో బొక్కుల వాగు వద్దకు చేరుకుని, తమ గొర్రెల మందను వాగు దాటించేందుకు తండ్రీకూతుళ్లు ఇద్దరూ ప్రయత్నించగా, మృతుడు రాజు ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో జారిపడి గుంత(కయ్యా)లో మునిగిపోయాడు. అతని కూతురు అలేఖ్య తన తండ్రిని కాపాడే ప్రయత్నంలో నీటిలో పడిపోయి మునిగిపోతూ గట్టిగా కేకలు వేసింది.ఆ సమయంలో అటుగా వెళుతున్న అంకం శేఖర్ బోయిన్‌పేట అనే వ్యక్తి ఆమె కేకలు విని వెంటనే స్పందించి, నీటిలో మునిగిపోతున్న అలేఖ్య జుట్టు పట్టుకుని కాపాడి ఆమెను ఒడ్డుకు తీశాడు. స్పృహ కోల్పోయిన అలేఖ్యకు అంకం శేఖర్, ఆకుల అరవింద్ లు కలిసి ప్రథమ చికిత్స అందించి, కడుపులోకి వెళ్లిన నీటిని బయటకు తీసి ఆమె ప్రాణాలను కాపాడారు. స్పృహ వచ్చిన అనంతరం అలేఖ్య మా నాన్న నీటిలో మునిగిపోయాడని చెప్పగా, స్థానికులైన అంకం శేఖర్, ఆకుల అరవింద్ లు ఇద్దరూ కలిసి వాగులో వెతికి రాజును నీటి నుండి బయటకు తీసి వెంటనే అతడిని చికిత్స నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరీక్షించి అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మంథని ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు.

# వట్టిమల్లలో దారుణం పారాతో దాడి

### - ఒంటరిగా ఉన్న వ్యక్తిపై హత్యాయత్నం.. పరిస్థితి విషమం



**కోనరావుపేట,ఆగస్టు.12(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలంవట్టిమల్ల గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెద్దగొల్ల సత్తయ్యపై అదే గ్రామానికి చెందిన సామల శ్రీనివాస్ పారాతో దాడి చేసినట్లు సమాచారం.ఒంటరిగా ఉన్న సత్తయ్యపై శ్రీనివాస్ దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పారాతో తలపై బలంగా కొట్టడంతో సత్తయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.దాడి నుంచి తప్పించుకున్న సత్తయ్య తీవ్ర గాయాలతో బైక్‌పై కోనరావుపేటకు చేరుకుని, అక్కడి నుంచి చికిత్స కోసం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించినట్లు సమాచారం.ఈ ఘటనపై సత్తయ్య కుటుంబ సభ్యులు కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వట్టిమల్లలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై జమ్మికుంట కాంగ్రెస్ నేతల ఆగ్రహం

**జమ్మికుంట, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలను రాజకీయం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్న హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీరును జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.

కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని కౌశిక్‌రెడ్డి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని మండిపడ్డారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ సమక్షంలో అధికారిక వేదికపై ఆయన వ్యవహరించిన తీరు అహంకారానికి పరాకాష్టగా ఉందని విమర్శించారు.

గత రెండున్నరేళ్లుగా ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా పనిచేసిన సమయంలో స్థానిక లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి ఇవ్వడంలో విఫలమైన కౌశిక్‌రెడ్డి, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి ఇళ్లను పూర్తి చేస్తుంటే ఓర్వలేక రాజకీయ డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు.

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్లు నిర్మించి అందిస్తోందని తెలిపారు. దీనిపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను పాటించాలని, మంత్రుల పట్ల అనుచితంగా వ్యవహరించడం సరికాదని సూచించారు.



ఇకనైనా కౌశిక్‌రెడ్డి తన పద్ధతిని మార్చుకోవాలని, లేకపోతే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని పరిచయ రామారావు, టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నలుగురు సదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, గడ్డం దీక్షిత్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దొడ్డే శ్రీకాంత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎగిత అశోక్, చందరాజు, ఒగ్గు రమేష్, యాట్ల అశోక్‌రెడ్డి, రామ్మోహన్, మాచర్ల రాజు, దేశిని కోటి, దొగ్గల శ్రీనివాస్, యాదవ్ భాస్కర్, పంజాల అజయ్, బొంగోని వీరన్న, చిన్నింటి నాగేంద్ర, సజ్జు, సన్నీ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్‌షాపులకు బంద్.. గ్రామాల బాటలో కొత్త సర్పంచులు

**సుల్తానాబాద్: ఆగస్టు 12( ప్రజా జ్యోతి)**

గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యం, ఆర్థిక భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సుల్తానాబాద్ మండలంలోని కొత్త సర్పంచులు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్‌షాపుల విక్రయాలను అడ్డుకునేందుకు పంచాయతీల ద్వారా చర్యలు చేపడుతున్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, కుటుంబాలపై మద్యం ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని బెల్ట్‌షాపులను పూర్తిగా కట్టడి చేయాలనే దిశగా అడుగులు వేస్తున్నారు.

### ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

గ్రామాల్లో అనధికారికంగా మద్యం విక్రయాలు జరగడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందని సర్పంచులు పేర్కొంటున్నారు. కూలి, వ్యవసాయ పనులు చేసుకుని జీవించే కుటుంబాల్లో మద్యం వినియోగం పెరగడంతో కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బెల్ట్‌షాపులకు అడ్డుకట్ట వేస్తే మద్యం లభ్యత తగ్గి ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయంతో సర్పంచులు ముందుకు సాగుతున్నారు.

### గ్రామసభల తీర్మానాలకు ప్రాధాన్యం

బెల్ట్‌షాపుల నిర్వహణకు వ్యతిరేకంగా గ్రామసభల్లో చర్చించి తీర్మానాలు చేయాలని పలు పంచాయతీలు నిర్ణయిస్తున్నాయి. గ్రామంలో ఎక్కడైనా అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా పంచాయతీ పాలకవర్గాలు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. బెల్ట్‌షాపుల నియంత్రణలో గ్రామస్థులు కూడా సహకరించాలని సర్పంచులు కోరుతున్నారు.

### కొత్త పాలకవర్గాలపై ప్రశంసలు

కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా గ్రామ ప్రజల సామాజిక శ్రేయస్సుపై దృష్టి సారించడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. రహదారులు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యంతోపాటు ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవడం అవసరమని గ్రామస్థులు అంటున్నారు. బెల్ట్‌షాపుల కట్టడికి సర్పంచులు తీసుకుంటున్న నిర్ణయాలు ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

### ప్రజల సహకారంతోనే విజయవంతం

బెల్ట్‌షాపుల నిర్మూలన ఒక్క పంచాయతీతో సాధ్యం కాదని, గ్రామస్థులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని సర్పంచులు చెబుతున్నారు. అనధికార మద్యం విక్రయాలపై సమాచారం అందించి సహకరించాలని ప్రజలను కోరుతున్నారు. కొత్త పాలకవర్గాల నిర్ణయాలతో మండలంలోని గ్రామాల్లో బెల్ట్‌షాపులపై క్రమంగా ఉక్కుపాదం మోపేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

# నిరుపేద మృతదేహానికి ఎమ్మెల్యే ఆపన్నహస్తం

**రాయికల్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

నిరుపేద కుటుంబానికి చెందిన దుమల రవి మృతదేహాన్ని స్వగ్రామమైన మహితాపూర్‌కు తరలించేందుకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చొరవ చూపారు. మహితాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ విజ్ఞప్తి మేరకు బుధవారం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే.. రవి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.మృతుడు రవి అంత్యక్రియలను మహితాపూర్ గ్రామపంచాయతీ, కుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లను ఎమ్మెల్యే అభినందించారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన గ్రామపంచాయతీ, కుల సంఘం సభ్యులను ప్రశంసించారు.

### వైద్య సేవలపై పరిశీలన

అనంతరం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని మెడికల్ వార్డును ఎమ్మెల్యే పరిశీలించారు. జగిత్యాల పాత బస్టాండ్‌లోని ఆసుపత్రిలో జ్వరం, దగ్గు, బీపీ, షుగర్, వాంతులు, విరేచనాలు, కీళ్ల నొప్పులు, ఎముకలకు సంబంధించిన సమస్యలకు వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. త్వరలో ట్రామా సెంటర్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.ఆర్ఎంఓ విజయ్ రెడ్డి, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, కూతురు శేఖర్, ముతులపురం శేఖర్, గంగాధర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## జేఎన్టీయూహెచ్ లో సాంకేతికత, సేవా కార్యక్రమాలు






**కొడిమ్యాల,ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**

మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతోపాటు సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. రెండు రోజులుగా నిర్వహించిన 'డ్రోన్ ఎక్స్‌ప్లోర్' కార్యక్రమంలో స్వయంచాలక యూఏవీ నావిగేషన్, నియంత్రణ, కంప్యూటర్ విజన్, స్లామ్, మిషన్ ప్లానింగ్‌పై శిక్షణ ఇచ్చారు. మల్టీ రోటర్ యూఏవీతో ప్రత్యక్ష విమాన ప్రదర్శన నిర్వహించారు.అదేవిధంగా జేఎన్టీయూహెచ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ సహకారంతో 'ఈజీడ్యాక్ ఉపయోగించి స్మార్ట్ సెన్సర్ ఇంటర్‌ఫేసింగ్, ఐఓటీపై వర్క్‌షాప్ నిర్వహించారు. సీఎస్ఈ, ఐటీ, ఈసీఈ విద్యార్థులకు సెన్సర్ ఇంటర్‌ఫేసింగ్, డేటా సేకరణ, రియల్‌టైమ్ మానిటరింగ్‌పై ప్రాయోగిక శిక్షణ అందించారు.కాగా, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కొండగట్టులో గురువారం సామాజిక పారిశుధ్య, పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించనున్నారు. సుమారు 800 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని ఆలయానికి వెళ్లే ఏడు కిలోమీటర్ల మార్గాన్ని శుభ్రం చేయనున్నారు. ప్రజలకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. జి. నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ పాఠశాలలో 23 మంది విద్యార్థినులకు హెచ్‌పీవీ టీకాలు

**రాయికల్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ముందస్తు రక్షణ కల్పించే హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ప్రత్యేక టీకా కార్యక్రమంలో పాఠశాలకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థినులకు హెచ్‌పీవీ టీకాలు వేశారు.చిన్న వయసులోనే హెచ్‌పీవీ వైరస్ నుంచి రక్షణ పొందేందుకు టీకా వేయడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని ఆరోగ్యశాఖ సిబ్బంది విద్యార్థినులకు అవగాహన కల్పించారు. టీకాలు సురక్షితమైనవని, తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా టీకాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలని అన్నారు. చిన్ననాటి నుంచే ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.



ప్రభుత్వం అందిస్తున్న టీకా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పోరండ్ల కిరణ్, ఆరోగ్య విద్యాధికారి కె. సత్యనారాయణ, ఆరోగ్య పర్యవేక్షకురాలు ఉమారాణి, సహాయక నర్సు మరియు ప్రసూతి సేవల సిబ్బంది జె. లత, ఆరోగ్య సహాయకుడు కె. భూమయ్య, ఆశా కార్యకర్తలు కె. సుజాత, ఎన్. లక్ష్మి పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఆరోగ్యశాఖ సిబ్బంది విద్యార్థినులకు అవసరమైన సూచనలు అందించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

## కొండాపూర్‌లో విద్యార్థి సంఘం ఎన్నికలు

**మేడిపల్లి, ఆగస్టు 12: ప్రజా జ్యోతి**

గ్రామపంచాయతీ ఎన్నికలను తలపించేలా కొండాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించారు. హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్, నాలుగు హౌస్‌ల కెప్టెన్ పదవులకు 21 మంది విద్యార్థులు పోటీ చేశారు. 231 మంది ఓటర్లకు గాను 211 మంది (91 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఎంపీడీవో అంజుమ, ఎంఈఓ లక్ష్మీనర్సయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.డి. హమీద్ ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమని ఎంపీడీవో పేర్కొన్నారు.

**హౌస్ కెప్టెన్లుగా..**

ఓట్ల లెక్కింపులో సీవీ రామన్ హౌస్ కెప్టెన్‌గా బత్తుల మనోజ్, అబ్దుల్ కలాం హౌస్ కెప్టెన్‌గా మహర్షిణి, రవీంద్రనాథ్ ఠాగూర్ హౌస్ కెప్టెన్‌గా అవిక్షిత్, శకుంతల హౌస్ కెప్టెన్‌గా శ్రీజ విజయం సాధించారు. విజేతలతో ప్రధానోపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల నిర్వహణలో చొరవ చూపిన ఉపాధ్యాయులు నరేష్, సుమలతతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.



## మెతాపూర్‌లో వారసంత ప్రారంభం



**రాయికల్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

గ్రామ ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు తదితర వస్తువులు స్థానికంగానే అందుబాటులో ఉండేలా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో వారసంతను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ ఆధ్వర్యంలో వారసంత ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ మాట్లాడుతూ.. గ్రామంలో వారసంత లేకపోవడంతో ప్రజలు నిత్యావసర సరుకులు, కూరగాయలు కొనుగోలు చేసేందుకు మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. దీంతో సమయం, ప్రయాణ ఖర్చులతో ఇబ్బందులు పడేవారన్నారు. ప్రస్తుతం గ్రామంలోనే వారసంత అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే స్థానిక రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు వారసంత ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.గ్రామంలో వారసంత ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వారసంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.కార్యక్రమంలో ఎంపీఓ సుష్మా, పంచాయతీ కార్యదర్శి రాజేష్, వార్డు సభ్యులు, బుస గంగా మల్లయ్య,అనుమల్ల రమ సత్యనారాయణ,భూపెళ్లి పరమేష్,తోగిటి నవీన్,నెమిళ్ల స్వామి రెడ్డి, నాయకులు గోపి మాధవి రాజారెడ్డి,గోపి రాజవ్వ అనుమల్ల సత్యనారాయణ దాసరి గంగాధర్,బేతి రాధ,శ్రీనివాస్,నారాయణ రెడ్డి,భవానీ,మ్యాకల రాజేశం,తురగ నారాయణ,బండి భూమయ్య,ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

